

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,1 ఆగస్టు 2025

8 పేజీలు

### అర్హులైన ప్రతీ రైతుకు
# 'అన్నదాత సుఖీభవ'

- 2న రైతుల ఖాతాల్లో నగదు జమ
- సిఎం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్,జేసి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతీ రైతుకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. 'అన్నదాత సుఖీభవ-పిఎంకిసాన్' పథకం అమలుపై గురువారం సచివాలయం నుండి వివిధ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.ఏలూరు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆగష్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' కింద 3174.4కోట్ల రూపాయలను రాష్ట్రంలోని 46లక్షల 85 వేల831 మంది రైతులకు అందించడం జరుగుతుందన్నారు. 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకం మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం 5వేలరూపాయలు చొప్పున, కేంద్ర ప్రభుత్వం 2వేలరూపాయలు చొప్పున మొత్తం 7వేల రూపాయలను అర్హులైన రైతులకు అందించడం జరుగుతుందన్నారు.అర్హుడైన చివరి రైతు వరకు 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకంను వర్తింపచేయాలన్నారు.అన్నదాత

- తరువాయి 2లో..

# రైతన్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా

### - 2న అన్నదాత, సుఖీభవ పథకం : మంత్రి పార్ధసారధి

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ఆగస్టు 2వ తేదీ నుంచి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలో 46.85లక్షల మంది రైతులకు రూ.3,174.40 కోట్లు ఆర్థిక సాయం అందుతుందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం వివరాలను తెలియజేస్తూ తొలివిడతలో కేంద్రం అందజేసే రూ.2 వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7వేలు అందిస్తామన్నారు.అదే విధంగా 2వ విడతలో మరో రూ.7 వేలు,3వ విడతలో రూ.6 వేలు, ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. అర్హులైన రైతులందరికి అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందుతుందన్నారు. ఈ నగదు జమవల్ల వేలాది రైతులకు ఉపసమనం కలగనుందన్నారు.జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద1,51,694 మంది రైతులుప్రయోజనం




పొందుతారన్నారు. నూజివీడు నియోజకవర్గంలో 33,405 మంది రైతుల ఖాతాలకు ఆగస్టు 2వ తేదీనే అన్నదాత సుఖీభవసొమ్ముజమకానుందన్నారు.

# రైతులకు లాభసాటి వ్యవసాయం,గిట్టుబాటు ధరలు లక్ష్యం..

- సిఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ రాహుల్






**భీమవరం,మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకం అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి ఇంచార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు పంపిణీ చేయనున్న కార్యక్రమాన్ని వేడుకగా జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు.ప్రజల విశ్వాసానికి తగినట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సుపరిపాలన అందించడమే లక్ష్యమన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు

- తరువాయి 2లో..

# త్వరితగతిన ఎన్‌హెచ్ 165,216 నిర్మాణ పనులు

### - గడ్కరీకి 'నర్సాపురం' పరిధిలో అంశాలపై కేంద్ర మంత్రి వర్మ విజ్ఞప్తి



**న్యూఢిల్లీ/భీమవరం,మేజర్‌న్యూస్:** కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీతో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు వర్మ గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పలు జాతీయరహదారి ప్రాజెక్టుల ప్రారం భోత్సవాలు,శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆగస్టు రెండో తేదీ శనివారం గడ్కరీ పాల్గొననున్న నేపథ్యం లో ఈభేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల పురోగతి, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఇరువురు మంత్రులు చర్చించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని మంత్రి శ్రీనివాస వర్మ, గడ్కరీని కోరారు.ఈభేటీలో నర్సాపురం పార్లమెంట్

- తరువాయి 2లో..

# 2వ జిల్లా అభివృద్ధి - సమీక్ష కమిటీ సమావేశం

### - పౌర సరఫరాల శాఖ, ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల రాక

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ(డిడిఆర్‌సి) సమావేశం ఆగస్టు 2వ తేదీ శనివారం నిర్వహించనున్నారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఆగస్టు 2వ తేదీ ఉదయం 10 గంటల నుంచి జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగే సమావేశంలో రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారధి, ఎంపి, శాసన సభ్యులు,ఎమ్మెల్సీలు,జిల్లా అధికారులు పాల్గొంటారు.సమావేశంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ఉపాధిహామి, ఎంఎస్‌ఎంఇ పార్కుల ఏర్పాటు, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి.,తదితర శాఖలు చేపట్టిన పనుల ప్రగతిపై సమీక్షిస్తారు.



# గన్నవరం - నల్లజర్ల రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు..

- ఎంపీ మహేష్‌కు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**ఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏపీలోని గన్నవరం - నల్లజెర్ల మధ్య జాతీయ రహదారి-16పై రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని పార్లమెంట్ వర్షాకాలం సమావేశాల సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రి నితిన్ గడ్కరీ శుక్రవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.గన్నవరం నుండి నల్లజెర్ల వరకు జాతీయ రహదారి-16పై సగటున ప్రతి రోజు రోడ్డు ప్రమాదం జరుగుతున్న విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాలేదని,రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి సమీకరించిన సమాచారం ఆధారంగా 'భారతదేశంలో రోడ్డుప్రమాదాలు' అనే వార్షిక నివేదిక

- తరువాయి 2లో..

# అవినీతి చక్రవర్తి అవినీతి సామ్రాట్ ఎవరో ప్రజలకు బాగా తెలుసు

**– వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని సైతం దోచేస్తున్న కూటమి ప్రభుత్వం**

**– జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఉచిత ఇసుక విధానం అని చెప్పి కొత్తపేట నియోజకవర్గంలో గడిచిన సంవత్సర కాలంలో ఒక్కో లారీకి 7000 రూపాయలు చొప్పున వసూలు చేసిన డబ్బు వాడపాలెం ప్యాలెస్ కు చేరింది నిజం కాదా అని జిల్లా అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్ ప్రశ్నించారు. గురువారం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో జరుగుతున్న అరాచకాలపై ఇసుక మట్టి దోపిడీపై ధ్వజమెత్తారు. వారు మాట్లాడుతూ జగ్గిరెడ్డి మీద ఆరోపణలు నిరూపించే దమ్ము మీకు ఉందా? మీ సవాల్ విసిరారు. ఈ సంవత్సర కాలంలో బండారు సత్యానందరావు చేసిన అవినీతి రోజుకి 40 లక్షల రూపాయలు ఇసుక మీద తినేస్తున్నారు అంటే ఈ సంవత్సరకాలంలో ఎన్ని కోట్లు దోచేసి మీ వాడపాలెం ప్యాలెస్లో దాచారో ఆ దేవుడికే తెలియాలి. అంగన్వాడీ పోస్టులకి మూడు లక్షలు ప్రతిదానికి కమిషన్లతో మీరు చేస్తున్నది ఏంటో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అయన పేర్కొన్నారు. ఈ సంవత్సరంలోనే మీ పరిపాలన చూసి మీ కార్యకర్తలే ఎంత విసుగు చెందారో మళ్లీ మేము చెప్పనక్కర్లేదు అని అయన అన్నారు. మద్యం నియోజకవర్గంలో ఏరులై పారిస్తూ బెల్ట్ షాపులు పెట్టి ప్రతి బాటిల్ పై కమిషన్లు తీసుకుంటున్న మీరు కూడా మా గురించి మాట్లాడుతుంటే మాకు నవ్వొస్తుందని ఆయన ఏద్దేవా చేశారు. కోవిడ్ సమయంలో తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం నిత్యం సేవలందించిన మా నాయకుడు జగ్గిరెడ్డికి, మనకెందుకు అనుకుని హైదరాబాదులో దాక్కున్న మీ బండారుకి పోలికా, బెల్ట్ షాపులు పెట్టి రేట్లు పెంచి సామాన్యుల రక్తం మీరు తాగడం లేదా అని ప్రశ్నిస్తున్నాం అని, వాడపల్లి ఈవో దగ్గర కమిషన్, ఎవరికైనా పోస్టింగులు వేస్తే కమిషన్, అంగన్వాడీలకు కమిషన్, నియోజకవర్గంలో ప్రతి పనికి ఒక రేటు పెట్టి కమిషన్ దండుకుంటున్నది బండారు సత్యానందరావు కాదా అని అయన ప్రశ్నించారు.

ఇసుక, అధికారులు బదిలీలకు కమిషన్లు, మట్టి, చికెన్ షాపులలో కరెంట్ మీటర్లకు కమిషన్లు, వాడపల్లి గుడిలో అవినీతి ఇలా ఈ సంవత్సర కాలంలోనే ఎంత అవినీతి చేశారో నియోజకవర్గ ప్రజలు అందరూ గమనిస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రజలు వేచి చూస్తున్నారు మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎప్పుడు గెలిపించుకుందాం అంటూ వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారని తెలిపారు.మీ కేసులకు మీ రెడ్ బుక్ రాజ్యాంగాలకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇలాంటి అవినీతి నాయకుడి గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయవలసిన బాధ్యత ప్రతి ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్తల మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల వైయస్సార్ సిపి అధ్యక్షులు బొక్క కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వనమాడి కొండబాబును మర్యాదపూర్వకంగా కలిసిన సీరత్ కమిటీ నూతన కార్యవర్గం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నూతనంగా ఎన్నుకోబడిన శ్రీరత్ కమిటీ కార్యవర్గం గురువారం కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబుని ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు నుండి కాకినాడ సిటీ నియోజకవర్గ సీరత్ కమిటీ అధ్యక్షులుగా ఎస్.కె.రహీమ్, ఉపాధ్యక్షులుగా షేక్ ముర్తజ, మహమ్మద్ గౌస్ మొహిద్దీన్, ప్రధాన కార్యదర్శిగా షేక్ అష్రఫ్ అలీ, జాయింట్ సెక్రెటరీగా ఎం.వై. బక్ త్తర్, ఎం.ఎ.గాలిబ్, డైరెక్టర్లుగా షేక్ ఖాసిం సాహెబ్, మహమ్మద్ అబ్దుల్ రహీం, షేక్ అన్వర్, షేక్ అహ్మద్ బాషా లను నియమించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎం.డి. ఖాన్, ఎం.డి. ఆన్సర్, సయ్యద్ అలీ, ఖాదర్ ఖాన్, అర్బన్ భాష, జారుఖాన్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# మహాలయ పక్ష ప్రత్యేక సప్త మోక్ష క్షేత్ర యాత్ర రైలు




**– యాత్ర సెప్టెంబర్ 9వ తేదీ నుండి ప్రారంభం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** పవిత్ర క్షేత్ర దర్శనాలే లక్ష్యంగా ఆధ్యాత్మిక యాత్రకు శ్రీకారం చుట్టామని ఇండియన్ రైల్వేస్ సౌత్ స్టార్ రైల్ & టూర్ టైమ్స్ డైరెక్టర్ విఘ్నేష్ జీ తెలిపారు. ఈ మేరకు కాకినాడ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలయ పక్ష ప్రత్యేక సప్త మోక్ష క్షేత్ర యాత్ర సెప్టెంబర్ 9వ తేదీన ప్రారంభం అవుతుందన్నారు. గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ, హైదరాబాద్, కాజీపేట స్టేషన్లలో యాత్రికులు రైలు ఎక్కి వీలుందన్నారు.

ఈ యాత్ర పదిహేను రోజులు జరగనుందన్నారు. ఇండియన్ రైల్వేస్, భారత గౌరవ్ టూరిస్ట్ రైలు, సౌత్ స్టార్ రైలు, భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన అగ్రశ్రేణి టూరిస్ట్ రైలు ఆపరేటర్ 'టూర్ టైమ్స్' ఈ యాత్రకు నడుం బిగించిందన్నారు. ఈ యాత్రలో ఉజ్జయిని, ఓంకారేశ్వర్, ద్వారకా, సిద్ధ పూర్, మధుర, అయోధ్య, ప్రయాగ్ రాజ్, వారణాసి, గయ వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలను కవర్ చేయనున్నామని చెప్పారు. గతంలో ఇండియన్ రైల్వేస్ టూర్ టైమ్స్ ప్యాకేజీకు విశేష స్పందన లభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి 650 మంది యాత్రికులతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా టూర్ టైమ్స్ జనరల్ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ ప్రాచీన గ్రంథాలు, పురాణాల ప్రకారం ఈ యాత్రలో ఉన్న క్షేత్రాలు ఎంతో పేరుగాంచాయన్నారు.

ఇవి మానవ శరీరంలోని వివిధ శక్తి కేంద్రాలను సూచిస్తాయని చెప్పారు. అవి.. అయోధ్య (మనస్సు), మధుర (హృదయం), కాశీ (సహస్రార చక్రం), ఉజ్జయిని (నాభి), ద్వారకా (పాదాలు), గయ (పితృ మోక్ష స్థలం), మాతృ గయ (మాతృ మోక్ష స్థలం) అన్నారు.

ఈ ప్రత్యేక టూరిస్ట్ రైలు యాత్రికులకు పలు అనుభవాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ రైలులో లోపల, బయట దక్షిణ భారత భోజనం అందుబాటులో ఉంటుందన్నారు. లగేజ్ భారం ఉండదన్నారు. దర్శనానికి అవసరమైన బ్యాగ్ మాత్రమే మోయాల్సి ఉంటుందని చెప్పారు. ఈ ప్యాకేజీపై ఇండియన్ రైల్వే 33 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. థర్డ్ ఏసీ (కంఫర్ట్) రూ.45,750, సెకండ్ ఏసీ (డీలక్స్) రూ.54,100, ఫస్ట్ ఏసీ (లగ్జరీ) రూ.69,500 అన్నారు. ఈ యాత్ర టికెట్లను ఫోన్ 93550 21516 కాల్ చేసి బుక్ చేసుకోవచ్చన్నారు. ఆన్లైన్ బుకింగ్ కోసం టూర్ టైమ్స్.ఇన్ సందర్శించవచ్చన్నారు. ఈ సమావేశంలో టూర్ టైమ్స్ మేనేజర్ యాకేశ్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ రైతుకు 'అన్నదాత సుఖీభవ'

మొదటిపేజీ తరువాయి

సుఖీభవ-పిఎం కిసాన్' కార్యక్రమాన్ని జిల్లా,గ్రామస్థాయిలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని ,ప్రజా ప్రతినిధులను, రైతులనుభాగస్వాములను చేయాలన్నా రు. ఇరిగేషన్ శాఖ ఎస్ఈ నాగార్జున,డిఆర్డిఏ పీడీ ఆర్.విజయరాజు,సిపిఒ వాసుదేవరావు,పశుసంవర్ధక శాఖ,మత్స్యశాఖ జెడిలు డా.గోవిందరాజులు, నర్సయ్య,ఏలూరు నగరపాలకసంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్, డిపిఒ కె.అనురాధ, డిఎంహెచ్ఓ డా.పి.జె.అమృతం, ప్రభృతులు పాల్గొన్నారు.

## రైతులకు లాభసాటి వ్యవసాయం, గిట్టుబాటు ధరలు లక్ష్యం..

మొదటిపేజీ తరువాయి

కలిగే ప్రయోజ నంపై గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవకింద రైతులకు నగదు పంపిణీ కార్యక్రమం జరుగుతుం దన్నారు. రైతులను చైతన్య పరచడం ద్వారానే రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్నింటిలోకి తెస్తున్నామ న్నారు. భవిష్యత్తులో ప్రజలకు బాధ్యతగా సేవలం దించేలా వాట్సాప్ గవర్నెన్స్ వస్తుందన్నారు. అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు.

లోపాలు సవరించడానికే ఆర్టిజిఎస్ ,(రియల్ టైం గవర్నెన్స్ సిస్టం)ను ప్రవేశపెట్టామని, పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగు, సాగునీటి చెరువులన్నింటిని సమృద్ధిగా జలాలతో నింపాలన్నారు. వాటిపై నిర్వహణ, పర్యవేక్షణ ఉంటే సుస్థిర వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు.జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో పాటు సిపిఒ కంతిపూడి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జడ్. వెంకటేశ్వరరావు, డ్వామా పీ డి కెసిహెచ్ అప్పారావు, డిపిఒ ఎం.రామనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఎన్హెచ్ 165,216 నిర్మాణ పనులు

మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గం పరిధిలోని రెండు అత్యంత కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణ ఆవశ్యకతను నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లారు. దిగమర్రు - ఆకివీడు -భీమవరం బైపాస్ రహదారి ఎన్ హెచ్-165, ఎన్ హెచ్-216లో భాగంగా నర్సాపురం బైపాస్ రహదారి (కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారి) ప్రాధాన్యతను వివరించారు. వీటి నిర్మాణం పూర్తి అయితే భీమవరం పట్టణ ట్రాఫిక్ సమస్య తీరటంతోపాటు నర్సాపురం పట్టణంలో వాహనాల రద్దీ తగ్గి, సురక్షితమైన ప్రయాణానికి మార్గం ఏర్పడుతుందని ఆయన వివరించారు. గత కొంతకాలంగా నిలిచిపోయిన నర్సాపురం బైపాస్ పనులను తక్షణమే పునఃప్రారంభించాల్సిన ఆవశ్యకతను కేంద్ర మంత్రి గడ్కరీకి తెలియజేశారు.జాతీయ రహదారుల నిర్మాణం జాప్యం స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోందని,నిర్మాణ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గన్నవరం - నల్లజర్ల రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు..

మొదటిపేజీ తరువాయి

రూపొందిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. గత ఐదేళ్లలో గన్నవరం - నల్లజెర్ల మార్గంలో మొత్తం 1,614 ప్రమాదాలు,254 మరణాలు సంభవించినట్లు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నివేదికలో పేర్కొందని కేంద్ర మంత్రి వెల్లడించారు.ప్రమాదాలను నివారించడానికి సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు,భద్రతా వంటి అవగాహన కార్యక్రమాలు కార్యక్రమాలు చేపడుతున్నారని, జిల్లా పోలీసు శాఖ,పరిపాలనా అధికారులతో కలిసి రోడ్డు భద్రతపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని,ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నిరంతరంగా సమర్థవంత మైన చర్యలు తీసుకుంటుందని కేంద్ర మంత్రి మంత్రి స్పష్టం చేశారు.

# టౌన్ రైతుల సొసైటీ ఛైర్మన్‌గా అమరావతి అశోక్ ప్రమాణ స్వీకారం





**– కూటమి విజయంలో పాల్గొన్న నేతలకు పదవులు :ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** బలమైన నాయకత్వంతో కూటమి త్రయం అద్వితీయ విజయాలతో ముందుకెళ్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. నియోజకవర్గంలో కూటమి గెలుపునకు అహర్నిశలు శ్రమించిన ప్రతిఒక్క నాయకునికి సమయానుకూలంగా న్యాయంచేస్తామనీ, సుముచిత స్థానాన్ని కల్పించి గౌరవిస్తామని ఆయన హామీ ఇచ్చారు. టౌన్ రైతుల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా టిడిపి నాయకులు అమరావతి అశోక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఏలూరులోని ఒక ఫంక్షన్ హాల్లో ఆయన ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.ఛైర్మన్‌గాఅమరావతి అశోక్‌తో పాటూ పర్సన్ ఇన్‌ఛార్జులుగా మేడపల్లి యేసుబాబు,బుద్దా నాగేశ్వరరావుల పేర్లను చదివి వినిపించిన ఎమ్మెల్యే బడేటి చంటి,వారితో ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం అశోక్‌తో పాటూపర్సన్ ఇన్‌ఛార్జులను ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేబడేటి మాట్లాడుతూ ప్రజల మధ్య తిరగని వైసిపిమనుగడ ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారిందని విమర్శిం చారు. ప్రజలకు దగ్గరగా టిడిపి నాయకులు,కార్యకర్తలు మసలుకోవాలని హితవు పలికారు. కష్టించిన వారికి న్యాయం చేసేందుకు తాను ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నానని,భవిష్యత్తులో కష్టపడిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తానంటూ పార్టీ శ్రేణుల కరతాళధ్వనుల మధ్య ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్,ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,టిడిపి పరిశీలకులు మీరావలీ,ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి,కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు ఆర్నేపల్లి తిరుపతి,వివిధ హొదాలలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హెల్మెట్ అవసరంపై పోలీసుల అవగాహన



నర్సాపురం,మేజర్‌న్యూస్ : జిల్లా, డివిజన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో హెల్మెట్ ధరించటం వల్ల కలిగే లాభాలను వివరించారు. పట్టణ ఎస్ఐ ముత్యాలరావు మాట్లాడుతూ ప్రతిరోజు జరుగుతున్న ప్రమాదాలలో 60 శాతం పైన హెల్మెట్ లేకపోవడం వల్ల అవయవాలు కోల్పోవడం, ప్రాణాల కోల్పోవటం జరుగుతుందన్నారు. హెల్మెట్ లేకుండా టు వీలర్ నడిపి ప్రమాదాలకు గురయ్యే వారిలో 60 శాతం మంది యువకులే ఉంటున్నారని, కొద్దిపాటి నిర్లక్ష్యం వల్ల ప్రాణాల కోల్పోతున్నారని ముత్యాలరావు అన్నారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టటం మా పని కాదు. మీరు సురక్షితంగా ఉంటేనే శాంతి భద్రతలు బాగుంటాయని అందరూ హెల్మెట్ ధరించి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని ఎస్సై ముత్యాలరావు కోరారు.

# శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద అన్న సమారాధన



నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ : మండలంలోని కొప్పర్రు గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద గురువారం అన్న సమారాధన నిర్వహించారు. పోలిశెట్టి ఎర్రమ్మ, సత్యనారాయణ కుమారుడు బాలాజీ ధనలక్ష్మి దంపతుల కుమార్తెలు కార్తీక. చైత్రిక . ధన సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. పరిసర ప్రాంత గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అన్న సమారాధనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్న సమారాధన నిర్వాహ కులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# సిఆర్ రెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన





**ఏలూరు,మేజర్ న్యూస్ :** సిఆర్ రెడ్డి పాలిటెక్నికల్ కాలేజ్ విద్యార్థులకు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు,డిఎస్పీ డి శ్రావణ్ కుమార్,ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం శక్తి టీం సభ్యులతో కలసి సి.ఆర్.రెడ్డి పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కింది అంశాలపై విద్యార్థులకు వివరించారు: సోషల్ మీడియా వేదికల ద్వారా జరిగే మోసాలు, బ్లాక్ మెయిల్, ఫేక్ ఐడీ కేసులు వ్యక్తిగత సమాచారం బహిరంగంగా పంచుకోవడంలో ఉన్న ప్రమాదాలు ఫోన్ హ్యాకింగ్, ఫిషింగ్, ఫ్రాడ్స్ వంటి సైబర్ మోసాల పద్ధతులు బాధితులు డయల్ 112, 1930 లేదా %ఎఎవతీఎతీఱవ.స్త్రశీజ.ఱఅ% ద్వారా ఫిర్యాదు చేయగల అవకాశాలుగుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి విద్యార్థినులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ టెక్నాలజీ వృద్ధి మన ప్రయోజనానికి ఉన్నప్పటికీ, దానిని దుర్వినియోగం చేసే వారికి చెక్ పెట్టాలంటే మేము చెప్పిన సూచనలు పాటించడం ఎంతో కీలకం. ప్రతి యువతి, యువకుడు సైబర్ అవగాహన కలిగి ఉండాలి. ప్రిన్సిపాల్,కళాశాల అధ్యాపకులు ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.

# జీసస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 'యు' ఆకారంలో విద్యార్థులకు సీట్లు



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** కామవరపుకోట మండలం తడికలపూడి స్థానిక జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 'యు' ఆకారం మోడల్ ప్రవేశపెట్టామని కరస్పాండెంట్ రాంబాబు తెలియజేశారు. బ్యాక్ బెంచ్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడానికి తరగతి గదిలో విద్యార్థులు వృత్తాకారంలో కూర్చునేలా సీటింగ్ అమరిక చేశామని స్కూల్ ప్రిన్సిపాల్ యోహన్ బాబు తెలియ జేశారు. ఇలా చేయడం వల్ల తరగతిలో ఉపాధ్యాయులు విద్యార్థులందరినీ సమానంగా చూడడం సాధ్యమవుతుందని.ఆ మేరకు పాఠశాలలో బ్యాక్ బెంచర్స్ అనే వాళ్లే లేకుండా సీటింగ్ ఏర్పాటు చేశామని మణికుమార్ తెలియజేశారు.

## ఉత్తమ బోధన ద్వారానే ఉపాధ్యాయునికి గుర్తింపు

**– పదవి విరమణ చేసిన టీచర్ అమరావతి స్కూల్‌కు రూ.1లక్ష విరాళం**



**పెదపాడు,మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన వీడు ప్రధానోపాధ్యాయిని తోట పుష్పావతి అధ్యక్షతన జీవశాస్త్ర ఉపాధ్యాయ ని మాగంటి అమరావతి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పుష్పవతి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను బాగా అర్థవంతంగా బోధించడం ద్వారా మంచి ఫలితాలను సాధించారని ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవడానికి ఆమె బోధన దోహదపడిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మాగంటి లక్ష్మీ, గన్నవరం మాజీ శాసనసభ్యులు దాసరి బాలవర్ధనరావు, శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ వేలేరు మాజీ గ్రామ సర్పంచ్ వేములపల్లి శ్రీనివాస్, పెదపాడు మండల విద్యాశాఖ అధికారులు సబ్బితి నరసింహమూర్తి,జే రవీంద్ర పాల్గొన్నారు. అమరావతి ఉత్తమ ప్రతిభకు చూపించిన పదవ తరగతి విద్యార్థిని ప్రథమ ద్వితీయ స్థానాలు బహుమతులు అందజేయవలసిందిగా పాఠశాలకు ఒకలక్ష రూపాయలు తన తల్లిచే విరాళం డిపాజిట్ చేసి ప్రధాన ఉపాధ్యాయులకు అందజేశారు.

## మద్యంలో పురుగులు మందు కలుపుకుని వ్యక్తి ఆత్మహత్య



**ఏలూరు రూరల్,మేజర్‌న్యూస్ :** మద్యంలో పురుగులు మందు కలుపుకుని త్రాగి ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ ఘటన ఏలూరు రూరల్ మండలంలోని జాలిపూడి గ్రామంలో చోటుచేసుకుంది. కంచర్ల తంబి (40) స్థానికంగా చేపల చెరువులపై గుమస్తాగా పనిచేస్తున్నాడు. ఇంటి వద్దనే పురుగుల మందు మద్యంలో కలుపుకుని తాగాడు.అతడిని గమనించిన బంధువులు వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు




- పెరేడ్ గ్రౌండ్స్‌ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలి
- అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించిన జేసి ధాత్రిరెడ్డి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ నెల 15వ తేదీన 79వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలు నిర్వహించే పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొనే విద్యార్థినీ,విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయటడంతోపాటు వారికి స్నాక్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనరుకు సూచించారు. అతిథులకు స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.త్రాగునీటి సౌకర్యాన్ని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు చేయాలన్నారు.విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.ఆహ్వాన పత్రికలను ప్రొటోకాల్ ప్రకారం పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, శాసన సభ్యులు, తదితర ప్రజా ప్రతినిధులకు అందజేయాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, సిపివో వాసుదేవరావు, ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, పశుసంవర్ధకశాఖ జెడి గోవిందరాజులు, డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, ఎస్సీ కార్పోరేషన్ ఈడి ఎం. ముక్కంటి,డిపివో కె.అనురాధ, హౌసింగ్ పిడి సత్యనారాయణ,ఎపిఇపిడిసిఎల్ ఎస్ఈ పి.సాల్మన్ రాజు, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ పి. నాగార్జునరావు,బి.సి. కార్పోరేషన్ ఈడి ఎన్. పుష్పలత, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి.నాగరాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్.కృపావరం, తహశీల్దారు గాయిత్రి,డ్వామా పిడి కె.వి.సుబ్బారావు, ఐసిడిఎస్ పిడి పి.శారద,స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఎన్.జితేంద్ర, మున్సిపల్ కమీషనరు భానుప్రతాప్, డిఎస్ఓ విలియమ్స్, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా.రాజీవ్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనానికి కామినేని రామ్‌గోపాల్ రూ.50వేలు వితరణ



**కైకలూరు, మేజర్ న్యూస్,** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకి అనుగుణంగా కైకలూరు తాలూకా సెంటర్ మండల ఆఫీస్ దగ్గర ఎంతో ప్రతిష్టాత్మకంగా అంబేద్కర్ భవన నిర్మాణం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో కైకలూరు మండలం వరాహపట్నం గ్రామానికి చెందిన కామినేని వెంకటరత్నం కుమారులు కామినేని రామ్‌గోపాల్ స్పందించి జరుగుతున్న అంబేద్కర్ నిర్మాణ భవనానికి సహకారంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ద్వారా రూ.50వేల రూపాయలు అంబేద్కర్ నిర్మాణ సహకార పెద్దలకు అందించారు.నియోజకవర్గ దళిత ప్రజల తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో కైకలూరు నియోజకవర్గం ప్రజలంతా కూడా అంబేద్కర్ భవన నిర్మాణ కొరకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గోట్రు పాట్రిక్ పాల్,జక్కుల విజయకుమార్, పళ్లెం తాతారావు, వీరభత్తిన సుధా, భోగిరాల శ్రీకాంత్, మత్తె సూర్య చంద్రరావు, వాసుపల్లి రమేష్, వినోద్ మాస్టర్,కమతం విశ్వాసం,దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో "సుపరిపాలన తొలి అడుగు"



**నరసాపురం, మేజర్ న్యూస్:** పట్టణంలోని 13వ వార్డులో గురువారం సుపరిపాలన తొలి అడుగు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి చైర్మన్ %డ% రాష్ట్ర మైనారిటీ అఫైర్స్ అడ్వైజర్ యం ఏ షరీఫ్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, అధికారి అనంతరామావు,31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ) శంకు భాస్కర్ నాయుడు, షేక్ యూనిస్ బేగం,గుడాల సునీత,దొంగ పద్మారావు, మోకా శ్రీను, షేక్ హుస్సేన్, తిరుమాని హేమంత్,తిరుమాని ఏడుకొండలు, మావూరి ఆనంద్, బందారు ప్రసాద్, యలమంచిలి విజయ్, కొప్పాడ ఉమా మహేశ్వరరావు నాగిడి రాంబాబు కొప్పాడి సత్యనారాయణ, ఉల్లంపర్తి సత్యన్నారాయణ, గుడాల రామకృష్ణ,జెట్ల నాగేశ్వరరావు, మల్లాడి మూర్తి,దేశెట్టి సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** మొక్కజొన్న లోడుతో వెళ్తున్న మినీ వ్యాన్ ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి అదే లారీని ఢీకొన్న ఘటనలో మినీ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన ఏలూరు జాతీయ రహదారిలోని గుండుగొలను సమీపంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మృతుడు జగ్గంపేట మండలానికి చెందిన వినయ్ కుమార్ (21)గా గుర్తించారు. వ్యాన్ డ్రైవర్ సురేష్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి.

## మున్సిపల్ ఉద్యోగులకు పదోన్నతులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్పొరేషన్‌లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న నలుగురికి జూనియర్ అసిస్టెంట్లుగా, ఇద్దరికీ శానిటరీ ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ నగరపాలక సంస్థ మేయర్‌షేక్ నూర్జహాన్ పెదబాబు గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. బిల్ కలెక్టర్లుగా పనిచేస్తున్న టి.సునీల్,ఎస్.కె బాజీ. రికార్డు అసిస్టెంట్ పనిచేస్తున్న టిఎన్ భూపాల్.ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్‌గా పని చేస్తున్న ఎస్.కె నజీర్‌లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు.

హెల్త్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న శనపతి.అప్పారావు,బోను.రాజు ఇద్దరికీ శానిటరీ ఇన్స్పెక్టర్లుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ఆదేశాలతో నగరపాలక సంస్థలో వివిధ విభాగాల్లో ఖాళీ అయిన స్థానాల్లో అర్హులైన వారికి పదోన్నతులు కల్పించడం జరుగుతుందన్నారు.అలాగే ఉద్యోగస్తులు ప్రజలకు మంచి సేవలు అందించి పాలకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని మేయర్ నూర్జహాన్ పెదబాబు కోరారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ఏ.భాను ప్రతాప్ అదనపు కమిషనర్ జి.చంద్రయ్య,మేనేజర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు 1 వ పట్టణంలో గల వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో 11కెవి కొత్తగూడెం ఫీడరు విద్యుత్ లైన్ల మరమత్తుల నిమిత్తం ఈ నెల 1వ తేదీ శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమయములో వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో గల ఏడుకాలువల సెంటర్,కొత్తగూడెం, మోటేపల్లివారి వీధి,మేకవారి వీధి, కబేల ఏరియా,తూర్పు వీధి శివాలయం ఏరియా, సాయిబాబా గుడి ఏరియా, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, కనుక వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## గ్రంథాలయానికి కంప్యూటర్స్,స్మార్ట్ టీవీ, మొబైల్స్ బహుకరణ



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** మండల శాఖాగ్రంథాలయం, ద్వారకాతిరుమల నందు గురువారం ఉదయం శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్,శిక్షణా ఫౌండేషన్ బెంగళూరు వారు శాఖా గ్రంథాలయమునకు కంప్యూటర్స్ 2, స్మార్ట్ టీవీ 1, స్మార్ట్ మొబైల్ ఫోన్ 1 గ్రంథాలయ సంస్థ మాస్టర్ యన్‌సిహెచ్ రామకృష్ణ డిస్టిక్ మాస్టర్ ట్రైనర్ డి. సత్యన్నారాయణ అందజేశారు.ఈ సందర్భంగా డిసత్యనారాయణ మాట్లాడుతూ శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ,శిక్షణా ఫౌండేషన్ బెంగళూరు వారు చేపట్టిన ఈ కార్యక్రమం ముందుగాకర్ణాటకలో 5000 గ్రామపంచాయతీల్లో ఇదేవిధంగా ప్రతి పంచాయతీకి 2 కంప్యూటర్స్, 1 స్మార్ట్ టీవీ, 1స్మార్ట్ ఫోన్ ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం జరిగినదని తద్వారా ఎంతో మంది యువతకి, మహిళలకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ ద్వారా ఎంతో ఉపయోగం కలిగిందని చారిటబుల్ ట్రస్ట్ వారు తెలియజేయు జేశారు.అలాగే మన ద్వారకాతిరుమల గ్రంథాలయమును ఎంపిక చేయడం జరిగినదని. డిస్టిక్ మాస్టర్ ట్రైనర్ శ్రీడి.సత్యన్నారాయణ తెలియజేసారు.శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్, బెంగళూరు వారి సారధ్యంలో డెల్ కంపెనీ వారి సౌజన్యంతో శిక్షణ ఫౌండేషన్ వారి ద్వారా త్వరలో గ్రంథాలయమునకు ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి కంప్యూటర్లు,స్మార్ట్ టీవీ,స్మార్ట్ ఫోన్ ద్వారా గ్రంథాలయమునకు వచ్చు పాఠకులకు,విద్యార్థులకు ఈ సేవలు అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు.

# రైతులకు సేవలందించడమే కూటమి లక్ష్యం : మాజీ ఎమ్మెల్సీ అంగర





**– చించినాడ సొసైటీ అధ్యక్షులుగా 'రుద్రరాజు' ప్రమాణ స్వీకారం**

**యలమంచిలి,మేజర్ న్యూస్ :** రైతన్నలకు సేవలందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు అన్నారు. మండలంలోనిచించినాడసొసైటీ అధ్యక్షులుగా రుద్రరాజు సత్యనారాయణ రాజు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు మామిడిశెట్టి పెద్దిరాజు అధ్యక్షత వహించారు. రామ్మోహన్ రావు మాట్లాడుతూ రైతన్న దేశానికి వెన్నెముక అన్నారు. గతంలో వలే కాకుండా కోపరేటివ్ సొసైటీల ద్వారా ఎకరానికి రూ.10 లక్షలు రుణం పొందే అవకాశం రైతులకు కలిగిందన్నారు.లంకల కోడేరు కో–ఆపరేటివ్ బ్యాంకులో నాలుగు ఎకరాలకు గాను తాను రూ.40 లక్షలు రుణం పొందానన్నారు. ఎన్నడూ కనీ విని ఎరుగ రీతిలో పాలకొల్లు నియోజకవవర్గానికి రూ.600 కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి పదంలో పరుగులు పెట్టిస్తున్న ఘనత మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు దే అన్నారు. మంత్రి నిమ్మల కష్టజీవి కనుక ఆయన కింద పనిచేసే వారందరినీ కష్టపడి పని చేసే వారినే ఎన్నుకున్నారు. నియోజకవర్గంలో 21 సొసైటీలకు అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.చించినాడలో కూడా కమ్యూనిస్టు నేతలు,ఆర్ఎస్, సూర్య నారాయణ రాజు భావాలు కలిగిన సత్యనారాయణ రాజును సొసైటీ అధ్యక్షునిగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయ భాస్కర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర జలవనుల అభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పాలకొల్లు నియోజకవర్గంలో రైతులకు సంబంధించిన అన్ని పుంత రోడ్లు,గ్రావెల్ రోడ్లనుఅత్యంత పటిష్టవంతంగానిర్మించడం జరిగిందన్నారు. టిడిపి రాష్ట్ర యువ నేత పిచ్చేటి బాబు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. పాలకొల్లు మాజీ ఏఎంసీ చైర్మన్,బిజెపి కృష్ణాజిల్లా ఇంచార్జ్ ఉన్నమట్ల కబర్ధి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం రైతన్నల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారన్నారు.రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కడలి గోపాలరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రంశెట్టి పద్మారావు జనసేన మండల అధ్యక్షులు కొడవటి వర,బాబు తదితరులు మాట్లాడారు తొలిత నాయకులు కార్యకర్తలు అభిమానులు పుష్పగుచ్ఛాలా అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుక్కల కేశవరావు ఆరుమిల్లి రామ శ్రీనివాస్,రామభద్రంరాజు,మాజీ సర్పంచ్ రుద్రరాజు సత్య నారాయణ రాజుపెద్ద వర్మ,చినవర్మ పెద్దబాబు యలమంచిలి సొసైటీ అధ్యక్షులు బొప్పన హరికిషోర్ బిజెపి యలమంచిలి మండల అధ్యక్షులు కోలేటి చంటి ప్రధాన కార్యదర్శి నంబుల రంగారావు, ముచ్చర్ల శ్రీనివాస్, పీతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని మరింత బలోపేతం చేయాలి

**వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి**



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోనూ, గ్రామస్థాయిలోనూ పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల నాటికి సిద్ధంగా ఉండాలని వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు.గురువారం మండలంలోని చిట్టవరం గ్రామ కమిటీ నూతనముగా ఎన్నుకున్నారు.ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామ సర్పంచ్ తాడిలక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీమైలబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ,వైసీపీ మండల అధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు మాజీ సర్పంచ్ చల్లా సత్యనారాయణ వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కోళ్ల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నాసా కాంటెస్ట్ విన్నర్స్‌కి కిట్లు బహుకరణ




కైకలూరు,మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కాంటెస్ట్లో విన్నర్స్ కలిసిన విద్యార్థులకు టౌన్ సిఐ కృష్ణ ద్వారా కిట్లు బహుకరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్ర మాట్లాడుతూ కైకలూరుకి నాసా కిట్లు రావడం చాలా గర్వంగా ఉందని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏజీఎం ఎస్ పార్థసారథి ,ఏలూరు రీజినల్ ఇంచార్జ్ సిహెచ్ ఉదయ భాస్కర్ , ఏలూరు జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, పాఠశాల ఏవో పి.దానయ్య, పాఠశాల డీన్ పీ నరేష్ కుమార్, పాఠశాల సి ఇన్చార్జి ఏసుబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులకు వీడ్కోలు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉద్యోగ నిర్వహణ చేస్తూ గురువారం పదవీ విరమణ చేసిన అధికారులకు ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు సభను జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు నిర్వహించారు.జిల్లాలో పని చేస్తున్న ఎఎస్ఐ గోవింద రాజు ఏలూరు,ఎఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావుకైకలూరు, ఎఆర్‌హెచ్‌సి పి.బ్రహ్మయ్య డిఎఆర్ ఏలూరు పదవీ విరమణ నేపథ్యంలో జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో పదవీ విరమణ చేసిన అధికారులకు అదనపు ఎస్పీ అడ్మిన్ పూల మాలలు వేసి శాలువతో సత్కరించనారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు ఏ విధమైనటు వంటి రిమార్కులు లేకుండా కానిస్టేబుల్‌గా డిపార్ట్మెంట్ చేరి ఏఎస్ఐలు పదోన్నతులు పొంది ఉద్యోగ నిర్వహణ చేయడం అనేది భగవంతుని ఇచ్చినటు వంటి వరమని ఇప్పటి వరకు ప్రజా జీవితానికే అంకితమైన మీరు మీ కుటుంబపరమైనటు వంటి అంశాలలో అధిక ప్రాధాన్యము ఇస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ పవన్ కుమార్, ఆర్.ఎస్.ఐ భాస్కర రావు,పోలీస్ సంఘం అధ్యక్షుడు నాగేశ్వర రావు పదవి విరమణ చేసినటువంటి వారి కుటుంబ సభ్యులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు

# మానవ అక్రమ రవాణా నిరోధించాలి



**కైకలూరు,మేజర్ న్యూస్ :** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని,మండవల్లి గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.మండల లీడర్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ వి.వి. ఎన్.వి.లక్ష్మి మానవ అక్రమ రవాణాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మానవ రవాణా పెద్ద నేరమని నిత్యం ఎంతోమంది అబలలు చీకటి కోణాల్లోకి నెట్టేయబడుతున్నారని ముఖ్యంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు ఉద్యోగం. ప్రేమ వివాహం సినిమా అవకాశాల పేరుతో మోసాలకు గురవుతున్నారని, గ్రామాల్లో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి.పవన్ కాంత్, డి.శివప్రసాద్,డి.కె.వి.గంగాధర్ రావు, సిహెచ్. వెంకటప్పయ్య, కళాశాల ప్రిన్సిపల్ పి.రవితేజ, మండవల్లి హెడ్ కానిస్టేబుల్ బి.నాగ శ్రీను, కళాశాల సిబ్బంది, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ,పి.ఎల్.వి.లు తదితరులు పాల్గొన్నారు.

# చిట్నేని కుటుంబ సభ్యులను పర్మామర్శించిన మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధిలో ఈదుల గూడెం గ్రామంలో గురువారం ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు చిట్నేని వెంకట శివరామకృష్ణ తండ్రి చిట్నేని హనుమంతరావు గురువారం మృతి చెందారు. హనుమంత రావు మృతికి మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముద్దరబోయిన వెంకటేశ్వరావు, టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు నక్కన బోయిన వేణు తదితరులు సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చి,సానుభూతి తెలియజే సారు.

ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ టీడీపీ బిసి సెల్ అధ్యక్షులు ఆరెపల్లి శ్రీనివాసరావు, ఎస్ ఎస్ బాబు, మడుపల్లి గోపాల్, నెరుసు సతీష్, పామర్తి నరసింహారావు, వీరబత్తుల జోషి బాబు, కొల్లిపర సాంబశివరావు, దొండ్డపాటి చిట్టి బాబు, నూతలపాటి నాగభూషణం,వైసీపీ నాయకులు మచ్చా హరి బాబు,ఈలప్రోలు సుబ్బయ్య,, సిపిఎం నాయకులు సత్తు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్:** ఆదానీ స్మార్ట్ మీటర్లు, ట్రూఆఫ్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ గురువారం వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో మల్లవరంలంక గ్రామంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వ్యతిరేకిస్తూ ఆగస్టు 5న నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజానీకం అంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మీటర్లు ఏర్పాటు చేయటం వల్ల జరిగే నష్టాలను ప్రజలకు వివరించారు.

# పీ-4లో స్వచ్ఛందంగా మార్గదర్శకులు రిజిస్టర్ అయ్యేలా చూడాలి




- పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**భీమవరం,మేజర్ న్యూస్ :** దిగువ పేద వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమ ఆశయాన్ని సంపన్న వర్గాలకు అవగాహన కల్పించి మార్గదర్శకులుగా స్వచ్ఛందంగా రిజిస్టర్ అయ్యేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుండి పీ4 కార్యక్రమం, అన్నా క్యాంటీన్ల పనితీరు, పారిశుధ్య నిర్వహణ, వివిధ ప్రభుత్వ పథకాలు అమలపై ప్రజల సంతృప్తి స్థాయి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఇన్చార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములయ్యే మార్గద ర్శకులపై ఎటువంటి ఒత్తిడి చేయకుండా వారికి వారే స్వచ్ఛందంగా పాల్గొనేలా చూడాలన్నారు. అన్నా కేంటీన్లను నిర్దేశించిన సమయంలో తెరిచి నాణ్యమైన ఆహారం అందించడంతోపాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామాలూ, పట్టణాలలో పారిశుద్ధ్య పరిస్థితులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధిదారులకు కూడా అందేలా ఆయా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సో సిపిఒ కంటిపూడి శ్రీనివాసరావు,డ్వామా పీడి డా.కెసిహెచ్ అప్పారావు, డిపిఓ ఎం.రామ నాథరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# సన్ లైఫ్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** పట్టణంలో నూతనంగా నిర్మించిన సన్ లైఫ్ హాస్పిటల్ ను శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్,ప్రతిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజ నేయులు, చింతలపూడి మాజీ శాసనసభ్యులు మద్దాల రాజేష్ కుమార్ ప్రారంభించారు. వారితోపాటు డాక్టర్ మద్దాల జె జ్యోత్న్న,డాక్టర్ మద్దాల చైతన్యకుమార్ పాల్గొన్నారు. సన్ లైఫ్ హాస్పిటల్ అత్యాధునిక సౌకర్యాలతో, చింతలపూడి ప్రజలకు అందుబాటులో ఉందని ప్రజలందరూ కూడా ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొవాలని శాసనసభ్యులు రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు యువత,తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఆరుంధతీ ఫీడర్ పరిధిలో

# విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు మండలం మాదేపల్లి సెక్షన్ పరిధిలో ఉన్న కొన్ని ఏరియాలకు సంబంధిచి 33/11కెవి పవర్‌పేట సబ్ స్టేషన్ నుండి వస్తున 11కెవి పొణంగి ఫీడర్ పరిధిలో గల రాజరాజేశ్వరి కాలనీ,పోణంగి రోడ్, 33/11కెవి వెంకన్న ట్యాంక్ నుండి వస్తున 11కెవి ఆరుంధతీ ఫీడర్ పరిధిలో ఈనెల 1వ తేదీ శుక్రవారం ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నా ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుననిఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ తెలిపారు.

చిరంజీవి బస్సు స్టాండ్, అశోక్ చక్రం, లోయ దిబ్బ, పాలతూము సెంటర్,శనగ పప్పు బజార్,దొంగల మండపం రోడ్ ,33/11కెవి సుంకరవారితోట సబ్ స్టేషన్ నుండి వస్తున 11 కెవి శ్రీపర్రు,జాలిపూడి అండ్ మాదేపల్లి ఇండస్ట్రియల్ ఫీడర్స్ పరిధిలోగల మాడేపల్లిరోడ్, సుంకరివారి తోట, ప్రేమలయం, గాయత్రి నగర్,వెంకటా పురం ఎంపి రోడ్,జాలిపూడి, లింగరావు గూడెం, కాట్లం పాడు, శ్రీపర్రు, మనూరు,ఎంహెచ్ పురం,కలకుర్రు ఏరియా లైన్‌ల మరామతులు,ఏబీ స్విచ్ నిర్మాణం జరుగుతున్నది,కనుక కనుక వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# విజువల్ పోలీసింగ్ ద్వారా ఆటోలపై స్పెషల్ డ్రైవ్




- నిర్వహించిన సిఐ యు జే విల్సన్,ఎస్సై సుధాకర్

**భీమడోలు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాలపై భీమడోలు పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు భీమడోలు ఇన్స్పెక్టర్ యు.జే.విల్సన్,ఎస్ఐ సుధాకర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సిబ్బంది కలసి విజువల్ పోలీసింగ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టారు. పరిశీలనలో భాగంగా పరిమితికి మించిన ప్రయాణికులతో ఉన్న కొన్ని ఆటోలను నిలిపివేశారు. ప్రయాణికుల ప్రాణ భద్రత దృష్ట్యా,ఆ ఆటోలలో ఉన్న కూలీలను ఆర్టీసీ బస్సుల ద్వారా వారి స్వగ్రామాలకు సురక్షితంగా తరలించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ విల్సన్ మాట్లాడుతూ ప్రజలు తమ గమ్యస్థానాలకు త్వరగా చేరాలనే ఉద్దేశంతో ఆటోలను ఆశ్రయించడం సబబే. కానీ, పరిమితికి మించి ప్రయాణించడం ప్రమాదకరం. ఒక ఆటోలో 4–5 మందికి మించి ప్రయాణించడం ప్రాణాలకు హానికరం. డ్రైవర్లు,యజమానులు ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని, ప్రయాణికుల సంఖ్యపై నియంత్రణ పాటించాలని తెలిపారు.

# కొత్తగూడెంలో రైలు ఢీకొని యువతి మృతి



**దెందులూరు,మేజర్‌న్యూస్ :** దెందులూరు మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన గాజుల శెట్టి పూజిత (20) రైలు ఢీకొని దుర్మరణం చెందింది. గురువారం సాయంత్రం గ్రామంలోని రైలు గేటు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 4న ఛలో విజయవాడ జయప్రదం చేయండి

- నైట్ వాచ్మెన్‌ల కమిటీ జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో కాపలాదారులుగా పనిచేస్తున్న నైట్ వాచ్మెన్ ల 5నెలల జీతాల కోసం ఈ నెల 4న విజయవాడ డైరెక్టర్ ఆఫీసునందు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ నైట్ వాచ్మెన్ ల కమిటీ (ఏఐటియుసి)ఏలూరు జిల్లా కన్వీనర్ కంకిపాటి బుచ్చిబాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం హైస్కూల్లో చదువుకొనే విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్నెట్ ద్వారా చదువు చెప్పుటకు కంప్యూటర్ పరికరాలు, భద్రపరిచే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 5333 హైస్కూల్‌కు సంబంధించి నైట్ వాచ్మెన్లను నియమించిందన్నారు. అప్పటి ప్రభుత్వం సాయంత్రం గం.4నుండి మరుసటి రోజు ఉ:గం.9ల వరకు గౌరవవేతనం పేరుతో నెలకు రూ.6వేలు ప్రకటించిందన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం 5 నెలల నుండి వేతనపకాయలు చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైట్ వాచ్మెన్ కమిటీ ఏలూరు జిల్లా కో కన్వీనర్ కే వెంకటేష్ పాల్గొన్నారు.

# సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేయొద్దు




**ఏలూరు,మేజర్ న్యూస్:** తనిఖీల్లో భాగంగా సెకండ్ హ్యాండ్ వెహికల్స్ కొనుగోలుదారులను గుర్తించి వారి వద్దనున్న పత్రాలను పరిశీలిస్తూ,వారికి సెకండ్ హ్యాండ్ వెహికల్స్ ను కొనటం వలన దొంగతనాలకు పాల్పడిన వాహనాలను సి బుక్కులు మార్చేసి ఇంజన్ నెంబర్లు మార్చేసి సెకండ్ హ్యాండ్ వెహికల్స్‌లో అమ్ముతున్నట్టు సమాచారం అటువంటి వెహికల్స్ ను గుర్తించి రెండు రోజుల క్రితం జిల్లా ఎస్పీప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో గుర్తించిన దొంగ తనం చేసిన వెహికల్స్‌ను గుర్తించి పోగొట్టుకున్న వాహనదారులకు అందజేయడం జరిగిందని వాహనదాలకు తెలియజేశారు. మీరు వాహనాలు కొనుగోలు చేసినప్పుడు ఒకటికి పది సార్లు మీ వాహనాలను చెక్ చేసుకోవాల్సిందిగా మూడవ పట్టణ ఇన్స్పెక్టర్ వి కోటేశ్వరరావు తెలిపారు. సరైన పత్రాలు, హెల్మెట్ లేని వారికి జరిమానాలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో మూడో పట్టణ పోలీస్ ఎస్‌హెచ్ఓ వి. కోటేశ్వరరావు ,ఎస్ఐ పి.అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీ-4లో మార్గదర్శులు స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు

– అన్న కేంటీన్ల నిర్వహణ సక్రమంగా జరగాలి
– జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పీ4 కార్యక్రమంలో మార్గదర్శులు స్వచ్ఛందంగా భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర సెక్రటేరియట్ నుండి పీ4 కార్యక్రమం, ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, అన్నా క్యాంటీన్ల నిర్వహణ,పారిశుద్ధ్యం, బహిరంగ ప్రదేశాలలో మహిళలకు రక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలన, తదితర అంశాలపై వివిధ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు.ఏలూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, ఇతర జిల్లా అధికారులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మార్గదర్శకులపై ఎటువంటి ఒత్తిడి చేయకుండా వారికి వారే స్వచ్ఛందంగా పీ4 కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో పీ4 కార్యక్రమంలో మార్గదర్శులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ సేవల పట్ల ప్రజలలోసంతృప్తి స్థాయిపెరిగేలాచర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్నా కేంటీన్ల నిర్వహణలోఎటువంటి ఫిర్యాదులులేకుండా చూస్తున్నా మన్నారు. డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు,డిఆర్డిఏపీడీ ఆర్.విజయరాజు, సిపిఒ వాసుదేవ రావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భాను ప్రతాప్, వ్యవసాయశాఖ జెడిహబీబ్ భాషా, డిఈఓ వెంకటలక్ష్మమ్మ, డిపిఓ కె.అనురాధ, డిఎంహెచ్ఓడా.పి.జె.అమృతం,ప్రభృతులు పాల్గొన్నారు.

# ఆప్తులను కోల్పోయిన వారి కుటుంబాలకు ఎమ్మెల్యే బాలరాజు పరామర్శ





**టీ.నర్సాపురం,మేజర్ న్యూస్:** మండలంలోని గుడ్లపల్లి గ్రామానికి చెందిన కూటమి పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు బొంతు సత్యనారాయణ తల్లి బొంతు వీర వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఇదే విధంగా కె.జగ్గవరం గ్రామానికి చెందిన యువకుడు కొమ్ము రవీంద్ర ఇటీవల అనుకోకుండా జరిగిన విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలు సంబంధిత కుటుంబాలలో తీవ్ర విషాదాన్ని మిగిలించాయి. ఈ నేపథ్యంలో గురువారం శాసనసభ్యులు చిర్రి బాలరాజు బాధిత కుటుంబాలను కలిసి వారి బాధను పంచుకున్నారు. ముందుగా గుడ్లపల్లి గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే బొంతు సత్యనారాయణ ఇంటికి వెళ్లి వారి తల్లి మరణవార్తపై విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి,తమ కుటుంబానికి కావాల్సిన అన్ని విధాలా మద్దతుగా నిలబడతామని హామీ ఇచ్చారు. అనంతరం కె.జగ్గవరం గ్రామానికి చేరుకుని విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కొమ్ము రవీంద్ర కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కుటుంబం మా కుటుంబంలా భావిస్తానని. మానవతా దృష్టితో నేను ప్రజల పక్షాన నిలబడతానన్నారు. ఈ విషాద సమయంలో నేను, మా ప్రభుత్వం మీతోపాటు ఉంటాం. అవసరమైన అన్ని విధాల సహాయం అందేలా చూస్తామని ఎమ్మెల్యే బాలరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు, టీడీపీ మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్,జయ్యవరపు శ్రీరామ మూర్తి,పిన్నమనేని మధు,గన్ని గోపాలం,కూటమి నాయకులు,గ్రామ పెద్దలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకార స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

– ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ




**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో మూడవరోజు స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్ నుండి ప్రజల చేత సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు వెంకటేశ్వరరావు (యువి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లు వద్దు పాత మీటర్లు ముద్దు అనే నినాదం తీసుకుని స్మార్ట్ మీటర్లను బిగిస్తే ప్రజలంతా వ్యతిరేకించండి, మా ప్రభుత్వము వస్తే స్మార్ట్ మీటర్లను బిగించే పద్ధతి ఉండదు ప్రజలపై సర్చార్జిల పేరుతో పైసా కూడా వసూలు చేయము ప్రజలకు సమరక్షంగా మా ప్రభుత్వం ఉంటాది అని ప్రజలకు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన బాబు సర్కార్ (కూటమి ప్రభుత్వం) ఇచ్చిన హామీలు ఏమైనావని ప్రశ్నించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఆనాడు వైసీపీ ప్రభుత్వం మోడీ ఆదేశాలకు లొంగి ఆదాని కంపెనీ నుండి సెకి సమస్త ద్వారా 25 సంవత్సరాల పాటు ఏడు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకున్నదన్నారు. సిఐటియు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎన్విడి ప్రసాద్ మాట్లాడుతూ తక్షణం ఆదాని స్మార్ట్ మీటర్ల ఆపాలి, పెట్టిన మీటర్లు తొలగించాలి, ట్రూ అప్ ఇంధన సర్దుబాటు చార్జీల విధానాన్ని పూర్తిగా తొలగించాలి. ఫైర్ స్టేషన్ వద్ద నుండి సంతకాల సేకరణ ప్రచార కార్యక్రమాన్ని జిల్లా పరిషత్, ఇండోర్ స్టేడియం మీదుగా కోర్టు సెంటర్, నుండి ఫైర్ స్టేషన్ వద్ద ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ఐఎఫ్‌టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఏఐటియుసి జిల్లా నాయకులు ఉప్పులూరు హేమశంకర్, సిఐటియు నాయకులు పంపన రవికుమార్, పిడిఎస్‌యు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కాకి నాని, కే శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి,వివిఎన్ ప్రసాద్ మెడికల్ రిప్రజెంట్ రాష్ట్ర నాయకులు, ఎం ఇసాక్, గొర్లిస్వాతి, ఉప్పులూరి లక్ష్మి, రైతు నాయకులు జి.కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జి శివకుమార్, సత్య నారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లెనిన్, జస్వంత్, ఏఐటియుసి నగర అధ్యక్షులు కొంపల్లి కస్మాచార్యులు, సాయన్న అభిలాష్ కుమార్, మహిళా సమాఖ్య నగర సహాయ కార్యదర్శి కొల్లూరి సుధారాణి,వెదురుపర్తి శారద,లక్కోజు జగదీశ్వరి,ముదుపాక ధనలక్ష్మి,వెదుపర్తి లక్ష్మి, బుగ్గల ప్రభాకర్,కె. ప్రసాదు,రామ్మూర్తి నాయుడు,వలపు శ్రీను,టీ.ధర్మారావు, వంశి, గణపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 15 నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం

– ఉన్నతాధికారులు,డిపో మేనేజర్లతో రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి సమీక్ష



**విజయవాడ/ఏలూరు,మేజర్ న్యూస్ :** విజయవాడలోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ ఉన్నతాధికారులు, విజయవాడ జోన్ పరిధిలోని డిపిటివోలు,డిపో మేనేజర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు,ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు,ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల హామీల అమలులో భాగంగా వచ్చే నెల రెండో వారం ఆగష్టు 15 నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రం అంతా ఉచితంగా తిరిగేట్లు అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. అటు ఈ పథకం ద్వారా మహిళలు పల్లె వెలుగు,ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్,సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడికైనా ప్రయాణించవచ్చని సంస్థ ఎండీ ద్వారకా తిరుమల రావు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదో ఒక ఐడీ కార్డు చూపించి మహిళలు ఫ్రీగా ప్రయాణించవచ్చని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

## అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు

– చైర్ పర్సన్ శ్రీ వెంకటరమణ



**నరసాపురం, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అన్నారు.పురపాలక సంఘ కార్యాలయము నందు మేనేజర్ గా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన పూడి రవి బాబు దంపతులను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భముగా పురపాలక సంఘ కమీషనర్ ఎం అంజయ్య అధ్యక్షతన జరిగిన పదవి విరమణ సన్మాన సభకి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ, మున్సిపల్ రీజనల్ డైరక్టర్ నాగరసింహారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, విధుల పట్ల అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పదు అన్నారు. సర్వీస్‌లో అందజేసిన సేవలు అమూల్యామైనవన్నారు.తదుపరి శాలువా కప్పి పుష్పగుచ్ఛాలందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ యూనియన్ నాయకులు కృష్ణ మోహన డిఈ ప్రసాద్,గణేష్‌బాబు,జేవిఓ శివగాయత్రి, టీపీఓ యం.వి రమణ, ఎంవివి సత్య, ఏఈ నవ్యకిశోర్ ఇండోర్, అవుట్ డోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 2న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి గోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఆగష్టు 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి ఏలూరులోని జిల్లా పరిషత్ సమావేశపు హాలులో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు.